# రజనీ శశాంకం



శిరిపురపు రాధాకృష్ణ

# రజనీ శశాంకం

మనిషి జీవితం బహు చిత్రమైంది. తనకి దొరికిన దాంతోనే తృప్తిగా బతికేద్దామనేకంటే ఇంకా ఏదో కావాలనే కాంక్ష మనశ్శాంతికి దూరం చేస్తోంది కొందరిని. మరికొందరు తమకి అందుబాటులోకి వచ్చిన వాటిల్లో మంచి దాన్ని ఎంచుకునే ప్రయత్నంలో పొరపాటుపడి చెడ్డదాన్ని చేజిక్కించుకొని మనశ్శాంతిని కోల్పోతుంటారు. ఇంకొందరు చేతికి అందుబాటులోకి వచ్చిన వాటిల్లో మంచిచెడులని నిర్ణయించుకోలేక అసమర్థులుగా మిగిలిపోతారు. అనామకుల్లా తమ జీవితాల్ని నిస్సారంగా గడిపేస్తారు.

ఈ జీవిత సంఘర్షణల్లో మనిషికి కావలసిన విచక్షణా శక్తిని ఆ దేవుడు అందరికీ ఒక్కలా ప్రసాదించకపోవటమే అతిపెద్ద శాపం. అయినప్పటికీ జీవితంలో పడ్తూ లేస్తూ, పోరాటాలు చేస్తూ గమ్యాన్ని చేరగలిగే వాళ్లే ఎక్కువ నేటి తరం మనుషుల్లో. మొట్టమొదటినించీ ప్రణాళికా బద్ధంగా తమ జీవితాన్ని మలచుకొని సార్థకం చేసుకునేవాళ్ళు చాలా అరుదుగా కనిపిస్తారు. అసలు మనిషి జీవితమే సంఘర్షణలతో నిండిపోయింది. “డబ్బున్న వాడికే అన్ని సుఖాలూ” అనుకునే రోజులు కావివి. వీటన్నటికంటే ముందు అసలు సుఖమంటే ఏమిటి అనేదానికి సరైన నిర్వచనం లేదు.

తనగురించి తాను తెలుసుకోవటం, అవతలి వ్యక్తి తన గురించి ఏమనుకుంటున్నాడో, తనతో ఎందుకలా బిహేవ్ చేస్తున్నాడో అనే అవగాహన లోపించినప్పుడు ఎదురయ్యే కష్టాల్ని నష్టాలు ఆ మనిషి జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తుంటాయి. అలాంటి మనిషి జీవితమే ఈ కథ. సకాలంలో ఆ తప్పులను సరిదిద్దుకుంటే జీవితం మళ్ళీ సరైన గాడిలో పడుతుంది జీవితం. మళ్ళీ అదే తప్పు పునరావృతం అయితే ఆ వ్యక్తికి అంతులేని వ్యధ తప్పించి మిగిలేదేమీ వుండదు.

**అది విశాఖపట్నం రైల్వే స్టేషను**

సమయం సాయంత్రం 5 గంటలు. "హైద్రాబాద్ వెళ్ళు గోదావరి సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ మరికొద్ది సేపట్లో ఎనిమిదో నెంబర్ ప్లాట్ ఫార్మ్ నుండి బయలుదేరటానికి సిద్ధంగా వుంది" అంటూ లౌడ్ స్పీకర్లో ఎనౌన్సమెంట్ బిగ్గరగా వినిపిస్తుంది. ప్రయాణీకుల రాకతో అంతా హడావిడిగా వుంది. ఇంతలో బిలబిలమంటూ సుమారు పదిహేనుమంది యుక్తవయసు ఆడపిల్లలు ఒకచేతిలో సూట్ కేసు, మరో చేతిలో ఫుడ్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్ళతో  పరుగులెడుతూ వచ్చి ఒక జనరల్ కంపార్ట్మెంట్లోకి లగేజీని చేర్చి అందులో కూర్చోవటానికి సీట్లు వెతుక్కుంటున్నారు. వాళ్ళందరూ దాదాపు ఒకే వయసులో వున్నారు. వాళ్ళ వయసు ఇరవై, ఇరవై మూడేళ్ళకి మించి వుండకపోవచ్చు. వాళ్ళ మాటలను బట్టి అందరూ ఒకే కాలేజీలో చదువుతున్నారని అర్ధమైంది మిగిలిన ప్రయాణీకులకి. అది జనరల్ బోగీ కావటంతో దాదాపు మూడొంతుల  సీట్లని అప్పటికే ఆక్రమించి కూర్చున్నారు ప్రయాణీకులు. పసిపిల్లలతో ఏడుపులూ, కేరింతలతో కంపార్ట్మెంట్ అంతా దద్దరిల్లి పోతోంది.

"ఆ కిట్టూ గాడికి అసలు బుద్ధి లేదు! అరకు టూర్ ప్రోగ్రాం గురించి వాడికి ముందేచెప్పి బెర్తులు రిజర్వ్ చేయమని చెపితే వాడు నిమ్మకి నీరెత్తినట్లు తర్వాత చేస్తాలే అంటూ లేటు చేశాడు. మరో వారంలో బయల్దేరతామని చెప్పిన తర్వాత రిజర్వేషను ప్రయత్నం చేశాడు. అప్పటికే ట్రైనంతా నిండిపోయింది. వైట్ లిస్ట్ రిజర్వేషన్ టికెట్లు చేతి పెట్టి వెళ్ళి పోయాడు కిట్టూ గాడు. ఇప్పుడు చూడు మన పాట్లు. ఈ జనరల్ బోగీ లో ఎవరు మన మాట విని సీట్లు ఇస్తారు. ఖర్మ ఖర్మ" అంటూ తిట్ల పురాణం మొదలెట్టింది లావుగా వున్న  సుందరి అనే అమ్మాయి. అందరిలోకీ నాజుక్కా, అందంగా వున్న రజనీ అనే మరో అమ్మాయి తన మొహం మీద పట్టిన చెమటను కర్చీఫ్ తో తుడుచుకుంటూ చిరాగ్గా బోగీ అంతా కలియచూస్తుంది ఖాళీ సీట్ల కోసం.

"పోనీలేవే! ఇప్పటికి ఎలాగో సర్దుకుందాం. అసలు ఈసారి అరకు టూర్ మిస్ అవుతుందేమో  అనుకున్నాం. అలా కానందుకు సంతోషించు" అంది సుమ అనే అమ్మాయి. పక్కనున్న ముగ్గురు ప్రయాణీకులని రిక్వెస్ట్ చేసి వాళ్ళని వేరే సీట్లకి

పంపించింది ఆ అమ్మాయి. రెండు లాంగ్ సీట్లు సంపాదించి ఒకరిమీద ఒకరు కూర్చొని సర్దుకున్నారు ఆ ఆ అమ్మాయిలందరూ.

"నాకు, జ్యోతికి సైడ్ విండో సీట్లే కావాలి, కూర్చొని కబుర్లు చెప్పుకోటానికి ! రైట్ విండో సీట్లో అతనెవరో ఒక్కడే కూర్చున్నాడు. అతన్ని రిక్వెస్ట్ చేద్దామా వేరే చోట సర్దుకోమని?" అంది సుందరి.

రజని వెళ్ళి ఆ విండో సీట్లో కూర్చొని వున్న వ్యక్తిని రిక్వెస్ట్ చేసింది వేరే చోట సర్దుకొని తమకి ఆ సీట్ వదిలేయమని. ఆ విండో సీట్ మనిషి తనకేమీ వినిపించనట్లు మోచేతుల్లో తల దాచి పెట్టుకొని కదలకుండా కూర్చునే వున్నాడు. రజని తన రిక్వెస్ట్ ని మరో సారి గట్టిగానే వినిపించింది. ఆ వ్యక్తి నిదానంగా తల పైకెత్తి ఒకే ఒక్కసారి రజనీకేసి చూశాడు. అతని మొహంలోకి చూసిన రజని వులిక్కిపడింది. ఆ వ్యక్తి తాను అనుకున్నట్టు మధ్యవయస్కుడు కాదు. సుమారు ముప్పైయేళ్లలోపు వయసున్న యువకుడు. అతని కళ్ళు గాజు కళ్లలాగా నిస్తేజంగా వున్నాయి. మొహమంతా నల్లకప్పు వేసినట్లుగా వుంది. తిండి తిని ఎన్నాళ్లయిందో అన్నట్టు చాలా బలహీనంగా వున్నాడు. జుట్టు నల్లరంగులో వున్నా ఎప్పటినించో తైల సంస్కారం లేనట్లు ఎండిపోయి వుంది. గడ్డం పెరిగిపోయి వుంది. పెదాలు పొడిబారి వున్నాయి. ప్రపంచంలోని వ్యధనంతా తానే అనుభవిస్తున్నట్లు నిర్లిప్తంగా, ముడుచుకుపోయిన మొహంతో వున్నాడు. రజని అడిగిన దానికి జవాబు చెప్పకుండానే తిరిగి తన తలని మోచేతుల మధ్య వుంచుకొని ముందుకు వంగి కూర్చుండిపోయాడు. రజనికి అతనితో ఇంకేం మాట్లాడాలో తెలియక బిక్కమొహం వేసింది. తిరిగి తన సీట్లోకి వచ్చి కూర్చుంది.

ఇంతలో సుందరి వెళ్ళి ఆ వ్యక్తికి ఎదురుగా వున్న మరో విండో సీటుని ఆక్రమించి కూర్చుంది. ఆ వ్యక్తి కాసేపటికైనా తల పైకెత్తి చూస్తే మరోసారి రిక్వెస్ట్ చేద్దామని రజని ఎదురు చూస్తూ కూర్చుంది. చూస్తుండగానే బోగీ అంతా నిండిపోయింది. ఇంతలో ట్రెయిన్ బయల్దేరింది. కానీ ఆ వ్యక్తి మాత్రం వంచిన తల పైకెత్తలేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Rajani+Sasankam**

* * *